క్లుప్తంగా

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

దుద్యాల్: అల్లిఖాన్‌పల్లి గ్రామానికి చెందిన మ్యాకల నర్సిములు జూలై 4న సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీఈఐఆర్ పోర్టల్ సహకారంతో గుర్తించి రికవరీ చేశారు. బుధవారం కానిస్టేబుల్ రఫీ మ్యాకల నర్సిములుకు అందజేశాడు.

కురుమ కుటుంబాల సంక్షేమానికి కృషి

సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లేశం



బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తున్న మల్లేశం

బొంరాస్‌పేట: కురుమ కుటుంబాల సంక్షేమానికి కృషి చేస్తానని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లేశం పేర్కొన్నారు. బుధవారం నాందార్‌పూర్ గ్రామానికి చెందిన కురుమ కటుంబాలను ఆయన పరామర్శించారు. గత నెల 28న రోడ్డు ప్రమాదంలో గొర్రెలు చనిపోయి ఆర్థికంగా నష్టపోయిన గిర్మిమల్లప్ప, రాయికంటి ఎల్లప్ప కుటుంబాలకు రూ.50వేల సాయం అందజేశారు.

గౌడ సంఘం అధ్యక్షుడిగా రాజేందర్‌గౌడ్



పరిగి: నియోజకవర్గ గౌడ సంఘం ఐక్యవేదిక కమిటీని బుధవారం పట్టణ కేంద్రంలో ప్రకటించారు. నియోజకవర్గ అధ్యక్షుడిగా ఇంజమూరి రాజేందర్‌గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కో కన్వీనర్‌గా రాఘవేందర్‌గౌడ్, పరిగి, దోమ, కుల్కచర్ల మండలాల బాధ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులు గౌడ సంఘం భవన నిర్మాణానికి మూడు ఎకరాల భూమిని కేటాయించాలని స్థానిక ఎమ్మెల్యే టి రామ్మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడసంఘ నాయకులు యాదయ్యగౌడ్, వెంకటయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, అంజయ్యగౌడ్, మొగులయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పేర్లను క్షుణ్ణంగా పరిశీలించాలి

డిప్యూటీ తహసీల్దార్ సురేశ్



మాట్లాడుతున్న డిప్యూటీ తహసీల్దార్ సురేశ్

మోమిన్‌పేట: ఓటరు జాబితాలోని పేర్లను క్షుణ్ణంగా పరిశీలించాలని డిప్యూటీ తహసీల్దార్ సురేశ్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో బీఎల్ఓలు, అంగన్‌వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2002 జాబితాలోని పేర్లను 2025 జాబితాతో సరిపోల్చుకోవాలన్నారు. నూతన ఓటర్ల వివరాలు అవసరం లేదన్నారు. ఏవైనా పేర్లు పునరావృతమైతే వారి వివరాలను ఇచ్చిన ఫార్మ్యాట్ ప్రకారం సూపర్‌వైజర్లకు అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయలక్ష్మి, ఎంపిఓ యాదగిరి, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

గురువుకు సత్కారం



ఉపాధ్యాయుడు శేఖర్‌తో విద్యార్థులు

బంట్వారం: జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం సుల్తాన్‌పూర్ పాఠశాల ఉపాధ్యాయుడు శేఖర్‌ను విద్యార్థులు సత్కరించి గురుభక్తి చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బర్కత్‌పల్లి నర్సింలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అల్మార అందజేత



అల్మార అందజేస్తున్న సంతోశ్

బషీరాబాద్: మండలంలోని దామర్ చెడ్ ఉన్నత పాఠశాలకు తాండూరు పట్టణానికి చెందిన ఆర్ఎస్‌కే ఫౌండేషన్ చైర్మన్ రొంపల్లి సంతోశ్ బుధవారం అల్మారను అందజేశారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా చైర్మన్, సభ్యులు ఉపాధ్యాయలను సన్మానించారు. ఫౌండేషన్ సభ్యులు రఘునాథ్ రెడ్డి, సోముశేఖర్, సత్యవర్ధన్ రెడ్డి, అంబాభవానీ ఆలయ పీఠాధిపతి శ్రీశంకర్ స్వామిజీ, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తో సంక్షేమం, అభివృద్ధి

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని పలువురు నాయకులు పేర్కొన్నారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా బుధవారం వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్‌లో రాజకీయనాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో అధికారులు, నాయకులు జాతీయ జెండా ఆవిష్కరించారు.



ధారూరు: ఫారెస్టు రేంజ్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎఫ్ఆర్ఓ రాజేందర్



కుల్కచర్ల: ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన అధికారులు, నాయకులు



పరిగి: క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తదితరులు



అనంతగిరి: జెడ్పీ కార్యాలయంపై జెండాకు వందనం చేస్తున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్



బంట్వారం: మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన ఎంపీడీఓ రాములు



దుద్యాల్: లగచర్లలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట జెండా ఆవిష్కరించిన అధికారులు



తాండూరు రూరల్: ఐకేపీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఏపీఎం బాలయ్య



అనంతగిరి: ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ప్రత్యేకాధికారి అడిషనల్ కలెక్టర్ సుధీర్



బంట్వారం: సుల్తాన్‌పూర్ పాఠశాలలో..



మర్పల్లి: వ్యవసాయ మార్కెట్ ఆవరణలో జెండా ఆవిష్కరిచిన చైర్మన్ మహేందర్ రెడ్డి



యాలాల: చెన్నారం పంచాయతీ కార్యాలయంలో నాయకులు తదితరులు



కొడంగల్ రూరల్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో జెండా ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి



దౌల్తాబాద్‌లో..

తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు

యాలాల: తాగునీటికి ఇబ్బందులు లేకుండా ముందస్తుగా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు యాలాల మాజీ ఎంపీపీ బాలేశ్వర్‌గుప్తా అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఎంపీ నిధులతో కొత్త బోరుకు ఆయన పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని జన్మదినం సందర్భంగా బోరు వేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పటేల్ విజయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు సుదర్శన్‌గౌడ్, మండల అధ్యక్షుడు ఆకుల శివకుమార్, ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి రామ్యానాయక్, బాయిమీది అశోక్ తదితరులు పాల్గొన్నారు.



బోరు వేయిస్తున్న మాజీ ఎంపీపీ బాలేశ్వర్‌గుప్తా తదితరులు

వెట్టిచాకిరీ విముక్తి కోసమే సాయుధపోరాటం

- సీపీఎం జిల్లా నాయకుడు చంద్రయ్య
- ఘనంగా తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు

దుద్యాల్: భూమి కోసం..భుక్తి కొరకు.. వెట్టిచాకిరీ విముక్తి కోసం ప్రాణాలకు తెగించి కమునిస్టులు పోరాటాలు చేశారని సీపీఎం జిల్లా నాయకుడు బుస్స చంద్రయ్య అన్నారు. బుధవారం దుద్యాల్ గ్రామ పంచాయతీ ఆవరణలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దొరలు, నిజాం రాజులు తెలంగాణ ప్రజలను వెట్టిచాకిరీ చేయించుకుంటూ, అనేక హింసలకు గురిచేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రమేశ్, రవి, చెన్ను, పెంటప్ప, సురేశ్, మల్లయ్య, బసప్ప, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



దుద్యాల్‌లో నినాదాలు చేస్తున్న సీపీఎం నాయకులు

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

పీఏసీఎస్ చైర్మన్ యాదవరెడ్డి



బొంపల్లిలో అండర్ డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న యాదవరెడ్డి

దోమ: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని పీఏసీఎస్ చైర్మన్ యాదవరెడ్డి పేర్కొన్నారు. బుధవారం బొంపల్లి గ్రామంలో రూ.5 లక్షలతో అండర్ డ్రైనేజీ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయిస్తుందన్నారు. ప్రతీ కాలనీలో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ శాంతు కుమార్, మాజీ సర్పంచ్ గందె రాములు, నాయకులు అంతిరెడ్డి, నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ విమోచన దినోత్సవం



మర్పల్లి: జాతీయ జెండా ఆవిష్కరించిన మండల అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి



బొంరాస్‌పేట: నృత్య ప్రదర్శన అనంతరం పరేడ్ గ్రౌండ్‌లో బంజారా కళాకారుల బృందం

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. మహనీయుల త్యాగ ఫలితమే తెలంగాణ విమోచనమన్నారు. ప్రతిఒక్కరూ వారి ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం

జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయాల్లో జిల్లా అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు.



అనంతగిరి: జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న డాక్టర్ మెతుకు ఆనంద్

విద్యార్థులు హిందీపై పట్టు సాధించాలి

దోమ: విద్యార్థులు హిందీపై పట్టు సాధించాలని ప్రధానోపాధ్యాయుడు బాబుచాంద్ అన్నారు. బుధవారం ఐనాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో హిందీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా హిందీ ప్రాముఖ్యతను తెలియజేసేలా కళాకృతులను తయారు చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ..స్వాతంత్ర్య సమరంలో హిందీ ఆయుధంగా మలచుకొని పోరాటం చేశారని గుర్తు చేశారు.



కళాకృతులను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న నేతలు

కుల్కచర్ల: వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని కుల్కచర్ల మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం ప్రభుత్వ ఆస్పత్రిలో స్వస్త్ నారీ స్వశక్తపరివార్ అభియాన్‌లో భాగంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమన్నారు. ప్రతీ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల ఎంపీడీఓ రామకృష్ణ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ప్రహ్లాద రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ హరికృష్ణ, దిశ కమిటీ సభ్యులు జానకిరాం, మెడికల్ అసిస్టెంట్‌లు వెంకట్, అంజూ, బీజేపీ నేతలు ఘణపురం వెంకటయ్య, చంద్రలింగం, కాంగ్రెస్ నేతలు గోపాల్ నాయక్, పెంటమీది వెంకటయ్య, రాంచంద్రయ్య, ఆనందం, టీబీ కోఆర్డినేటర్ రాజు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

హకీంపేట్ పీహెచ్‌సీలో..

దుద్యాల్: మండల పరిధిలోని హకీంపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగాహెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు వైద్యురాలు డాక్టర్ వందన తెలిపారు. బుధవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ మెగా హెల్త్ క్యాంపు నాలుగు ప్రత్యేక రోజుల్లో వివిధ రకాల వ్యాధ్యులకు సంబంధించి నిర్వహిస్తారన్నారు. 19న సాధారణ, 23న ఈఎన్‌టీ, 26న చర్మ వ్యాధ్యులు, 30న దంతాలకు సంబంధించిన పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పేదలు వినియోగించుకోవాలని సూచించారు.

ఘనంగా ప్రధాని జన్మదిన వేడుకలు

భారత ప్రధాని నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నేడు దేశం ప్రపంచ ఖ్యాతి సాధించడానికి ప్రధాని కృషి విడదీయరానిదన్నారు. రాబోయే రోజుల్లో ప్రపంచంలోనే అగ్రగామిగా భారత్ దూసుకుపోతుందన్నారు. అనంతరం కార్యకర్తలు నాయకులు ఆయా మండలాల్లో అన్నదానం, రక్తదానం, రోగులకు పండ్లు పంపిణీ చేశారు.



అనంతగిరి: ఎన్నెపల్లి చౌరస్తాలో సంబరాలు చేసుకుంటున్న అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి



పరిగి: మోదీ జన్మదిన వేడుకలో బీజేపీ నాయకులు



తాండూరు టౌన్: అన్నదానం చేస్తున్న బీజేపీ శ్రేణులు



అనంతగిరి: రక్తదానం చేస్తున్న కార్యకర్తలతో ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తదితరులు



నవాబుపేట: రక్తదానం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు



బంట్వారంలో..



తాండూరు రూరల్: చెంగోల్లో కేక్‌కట్ చేస్తున్న గ్రామస్తులు



వికారాబాద్‌లోని రైతుబజార్ వద్ద కేక్ కట్ చేస్తున్న బీజేపీ నాయకులు



కుల్కచర్ల: రక్తదాన శిబిరంలో బీజేపీ నేత ప్రహ్లాదరావు



కొడంగల్ రూరల్: పండ్లు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు